PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 05 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 03 జనవరి 2025


## రైతు భరోసా కమిటీలతో కాలయాపన




## నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్‌కుమార్







- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ

# 14 నుంచే రైతు భరోసా పంపిణీ

**హైదరాబాద్,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల వివరాలు 2లో

# 8న విశాఖకు ప్రధాని నరేంద్ర మోదీ రాక



**అమరావతి,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీలోని అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద రూ.85 వేల కోట్లు పెట్టుబడులతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది . ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 8న ఏపీలోని విశాఖ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటక ఖరారయ్యిందని జిల్లా అధికారులు వెల్లడించారు.ప్రధాని 8వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని వివరించారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటుకానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుతో పాటు రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి వివరాలు 2లో

# రైతు భరోసాపై షరతులా..?

- సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



**హైదరాబాద్,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని వివరాలు 2లో




## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

- దీప్తి జీవాంజికి సిఎం రేవంత్ అభినందనలు

# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

- నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు
- డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక
- అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక
- అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు



**న్యూఢిల్లీ,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. వివరాలు 2లో




## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

- ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

**హైదరాబాద్,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు వివరాలు 2లో

# ఖజానాను ఖాళీ చేసిన బిఆర్ఎస్

- ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది



**సిద్దిపేట,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. వివరాలు 2లో

# అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే




**న్యూఢిల్లీ, 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమ లు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

# 8న విశాఖకు ప్రధాని నరేంద్ర మోదీ రాక

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారని వెల్లడించారు. ప్రధానితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పూర్తి అయితే భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ ప్రొడక్షన్ ఫెసిలిటీగా ఏపీ నిలుస్తుంది. భారీ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం 1200 ఎకరాలు కేటాయించింది. 600 ఎకరాల్లో భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. రోజుకు 1100 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని అధికారులు తెలిపారు. 300 ఎకరాల్లో ఎలక్ట్రోలైజర్లు, సోలార్ పీవీ, బ్యాటరీ స్టోరేజీల ఇండస్ట్రియల్ హబ్, మరో 300 ఎకరాలను మౌలిక వసతుల కల్పనకు కేటాయించారు.

## ఖజానాను ఖాళీ చేసిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.ద

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)




కారుస్తోందని అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

## నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్‌కి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల సమ్మె కొనసాగుతోంది. 24వ రోజు ఉద్యోగులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ట్వీట్లను ఫ్లెక్సీ కొట్టించి నిరసన తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ఫొటోలను ఫేస్ మాస్కులుగా ధరించిన నిరసన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆయా జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎస్ఏ ఉపాధ్యాయుల రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. విద్యాశాఖలో ఎస్ఎస్ఏ ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు పలు జిల్లాల్లో వంటా వార్పు కార్యక్రమం కూడా నిర్వహించారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. నారాయణపేట, ఆదిలాబాద్, జనగామ, జోగులాంబ గద్వాలతో పాటు పలు జిల్లాల్లో వంటా వార్పు నిర్వహించారు.

# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్య్రం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷-లథెటిక్స్),దీప్తి జివ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷-లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జూడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్)రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అ÷-లథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో అగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

## 14 నుంచే రైతు భరోసా పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## రైతు భరోసాపై షరతులా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి%ూ% ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

**• దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు**



**హైదరాబాద్,జనవరి2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ÷-లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## రైతు భరోసా కమిటీలతో కాలయాపన

**• ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెఎల్పినేత**

**హైదరాబాద్,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు?బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోందని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.



## నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్‌కుమార్



**హైదరాబాద్,జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించి ంది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.



## 'కొండా యువసేన" నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొండా-సురేఖ మురళీధర్ రావు



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండా యువసేన జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్ ఆధ్వర్యంలో 'కొండా యువసేన"న్యూ ఇయర్-2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గురువారం అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావు ల చేతుల మీదుగా కొండ యువసేన-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జావిద్, ఎస్ డి సలీం, కేశపాక రాజేష్ బాబు, రాచర్ల రాజేందర్, ఏలేందర్, కొండా యువసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జున అవార్డుకు ఎంపికైన జీవంజి దీప్తికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**హనుమకొండ ప్రతినిధి, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పురస్కారాలలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పారా అథ్లెటిక్ మూడవ స్థానం సాధించి, దేశానికి పేరు తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన దీప్తిని అర్జున అవార్డుకు ఎంపిక చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన, నా వర్ధన్నపేట నియోజకవర్గం పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు.

## వీరయ్య నివాళులు అర్పించి మెపా రాష్ట్ర అధ్యక్షులు

- **ముదిరాజ్ కుటుంబాలకు మెపా అండగా ఉంటుంది**
- **మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



**ఖానాపురం, జనవరి 02,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలో బుధరావుపేట గ్రామానికి చెందిన చాగంటి వీరయ్య ముదిరాజ్ (65 సం) ఆస్తమా సంబంధిత వ్యాధితో బాధపడుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో చాగంటి వీరయ్య ముదిరాజ్ కుమారుడు సురేష్,అశోక్ లను పరామర్శించారు. అనంతరం వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ. వీరయ్య కష్టపడి కుమారులు చదివించి ప్రయోజకుల్ని చేశారని గుర్తు చేశారు. ముదిరాజ్ జాతి బిడ్డలు కష్టకాలంలో ఉన్నప్పుడు మెపా మనోధైర్యాన్ని ఇస్తుందని,ముదిరాజ్ లు అందరూ కలిసికట్టుగా ఐక్యత'తో ముందుకు వెళ్ళడానికి ముదిరాజ్ కుటుంబాలకు మెపా ఎల్లవేళలా భరోసా ఇస్తుందని అన్నారు. ముదిరాజ్లు ఏరంగంలో ఉన్న,ఏ సంఘంలో ఉన్న ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లాడి అజయ్ ముదిరాజ్,శాగంటి సురేష్ - అరుణ, షాగంటి అశోక్ - స్వరూప,పూలమ్మ,శిరీషతో పాటు బుదరావుపేట గ్రామ ముదిరాజ్లు పాల్గొన్నారు.

## యువతతోటే భారతదేశానికి బంగారు భవిష్యత్తు: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ఆత్మకూర్, జనవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువతతోటే భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్చాలని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నేతలు పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు. మీ యువతతోటే కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. మీ అందరికీ ఎమ్మెల్యే అండగా ఉంటానని పార్టీ బలోపేతంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఆత్మకూర్ మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్,దామేర మండల యూత్ అధ్యక్షులు నల్ల సుధాకర్, పోలేపాక ప్రశాంత్, బాగాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐనవోలు మండల పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో మడికొండ మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు మామయ్య రాజారపు మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఐనవోలు మండల కేంద్రం లోని శతనాల పుష్పలత, బరిగేల రత్నము, కత్తుల నాగలక్ష్మి మృతి చెందగా.., వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పున్నేల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా గోపి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్ ఎస్టి సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు యాకర సాంబయ్య, మండలఅధికార ప్రతినిధి కొతూరి సునీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్, ఇల్లందుల సారయ్య తదితరులు ఉన్నారు.

## సీఎం సహా పలువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం హైదరాబాద్ లో బిజీబిజీ గా గడిపారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామాత్యులు ,కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు ని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట యువజ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి కూడా ఉన్నారు.

## గ్రామపంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా అధికార పార్టీ ఫ్లెక్సీలు

- **ఫ్లెక్సీలు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి**
- **సంగెం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు**



**సంగెం, జనవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం గ్రామ పంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా మండల కేంద్రంలో ఇటీవల అధికార కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు వెలిశాయి. గత కొద్ది నెలల క్రితం ఈ విషయంలో వరంగల్ జిల్లా జాగృతి అద్యక్షుడు యార బాలకృష్ణ అధ్వర్యంలో సంగెం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు పిర్యాదు చేయడం జరిగింది.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ నెలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు మండల పంచాయతీ కార్యాలయంలో పిర్యాదు చేసినారు అని స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో రాజు కుమార్ అధ్వర్యంలో గ్రామ పంచాయితీలో అన్ని పార్టీల వారితో అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేసి ఇక నుండి సంగెం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ స్థలాల్లో ఏ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఎవ్వరు పెట్టకూడదని తీర్మానం చేశారు.. కానీ అట్టి తీర్మానానికి వ్యతిరేకంగా కొన్ని రోజుల క్రితం సంగెం కూడలి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు వెలిసినాయి.ఈ విషయంపై మండల కేంద్ర గ్రామ పంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు పెట్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సంగెం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు వరంగల్ జిల్లా జాగృతి అద్యక్షుడు యార బాలకృష్ణ పిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల నియోజక వర్గ జాగృతి అద్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్,సంగెం మండల బీఆర్ఎస్‌యూత్‌నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,బొమ్మాల శంకర్, పొశాల ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



## నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మెరుగు చంద్ర మోహన్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 2,(పిసిడబ్ల్యూ న్యూస్):**నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యదర్శిగా, సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్ర మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మెరుగు చంద్రమోహన్ మాట్లాడుతు జాతీయ కార్యదర్శిగా తన ఎన్నికకు సహకరించిన ఎన్ యుజె (ఐ) జాతీయ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ శర్మ, త్రియుగ్ నారాయణ తివారి, టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తం నారగొని, అనిల్ కుమార్ తోకలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవి విరమణ పొందుతున్న హెూం గార్డ్ అంతయ్యకి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న డి. అంతయ్య ను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అదనపు ఎస్పీ భీమ్ రావు ఆర్.ఐ లు రామక్రిష్ణ, కిరణ్ కుమార్, వేణు పాల్గొన్నారు.

## సాగు భూములకు పట్టాలి ఇప్పించమని ఆర్డీవోకు వినతి



**ధర్మారం:జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మారం మండలం పైడిచింతలపల్లి గ్రామంలో గల గౌర్నమెంట్ భూమి సాగు చేసుకుంటన్న రైతులు గత కొన్ని సంవత్సరాలు సాగు చెసుకుంటారు. ఇట్టి భూములు కీ పట్టా కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమారు ఆర్డీవోకు చెప్పడంతొ ఈ రోజు పెద్దపల్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు వడ్లకొండ అంజయ్య, ఇందురి లింగమూర్తి,సింగం తిరుపతి, రంగు సురేష్, డికొండ చంద్రయ్య,బిసగోని తిరుపతిపాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

**ధర్మారం:జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**ధర్మపురి పట్టణ లో మున్నూరు కాపు సంఘ 2025 నూతన సంవత్సరాది క్యాలెండర్ ను బుదవారం ప్రభుత్వ విప్ ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.





## లవ్‌లో పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** భీముని మల్లా రెడ్డి గ్రామానికి చెందిన శివ కిషోర్.. తన క్లాస్ మేట్ అదే గ్రామానికి చెందిన అమ్మాయికి న్యూ ఇయర్ విషెస్ చెప్పాడు.దీంతో అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు శివ కిషోర్ పై దాడి చేసినారు.దీంతో మనస్థాపానికి గురైన శివ కిషోర్ ఆత్మహత్య చేసుకున్నాడు.శివ కిషోర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు పరారిలోవున్నారు.శివ కిషోర్ ఆత్మహత్య కు కారణమైన అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న గంభీరావు పేట పోలీసులు.

## మిషన్ భగీరథ,అమృత్ 2.0 అభివృద్ధి పనులపై సమీక్ష

- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల, జనవరి 2(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల,రాయికల్ పట్టణములోని అన్ని వార్డులలో జగిత్యాల పట్టణ నుకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని లో డబల్ బెడ్ రూం ఇండ్లకు మిషన్ భగీరథ,అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల పై RWS, పబ్లిక్ హెల్త్ ఈ ఈ,డి ఈ, ఏ ఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు పురోగతిని తెలుసుకొని,పనులు త్వరిత గతిన ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని,ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని రాబోయే వేసవి కాలం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన భాధ్యత అధికారులు,ప్రజా ప్రతినిధుల పై ఉందని,ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పరిశీలిస్తానని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, ఈ ఈ లు సంపత్ రావు,శేఖర్ రెడ్డి,డి ఈ లు, ఏ ఈ లు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంగం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల గౌతమ్ రెడ్డి మరియు అదనపు కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లతఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి రవిబాబు, గౌరవాధ్యక్షులు హనుమంత రావు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ అరిగల అశోక్ .మరియు బద్ధం రాజేందర్ రెడ్డి,కోశాధికారి గణేష్, ఉపాధ్యక్షులు విజేందర్, లావణ్య,జలంధర్ రెడ్డి,గౌడిశేల్ అశోక్ రాజ్ . అత్తినేని శ్రీనివాస్,తిరుపతి, నాయక్, పద్మారావు రచన, సిరాజ్, నవీన్ డాక్టర్ శ్రీనివాస్ మరియు గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ మనన్ భట్‌కు స్వాగతం పలికిన ఏసీపీ కిరణ్ కుమార్

**నర్సంపేట, జనవరి 02(పీసీడబ్ల్యూ న్యూస్):** గురువారం రోజు ఉదయం సమయంలో మనన్ భట్, ఐపీఎస్ వారి ట్రైనింగ్ లో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్ నందు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించేందుకు నర్సంపేట పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది, వారికి నర్సంపేట ఎసిపి వి.కిరణ్ కుమార్, సిఐ.డి.రమణ మూర్తి, ఎస్ఐలు సిఏచ్.రవి కుమార్ ,జి.అరుణ్ లు స్వాగతం పలికారని ఒక ప్రకటనలో తెలియజేసారు.



# 'శ్రమ దోపిడీ'కి గురవుతున్న "కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్"

- ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం
- గుగులోతు సూర్య ప్రకాష్ (ఎస్.ఎఫ్.ఐ)జిల్లా కో-కన్వీనర్

**బయ్యారం,జనవరి 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం తో కలిసి సిఆర్టి (కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్) ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించడం జరిగింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధి నిరంతరం కృషి చేస్తు, గిరిజన విద్యాభివృద్ధికి సి.ఆర్.టీ టీచర్ల పాత్ర చాలా కీలకమైందని గుగులోతు సూర్య ప్రకాష్ తెలిపారు.ప్రజా ప్రభుత్వంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని,గత ప్రభుత్వం లాగే ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా వ్యవహరిస్తూ ఉద్యోగుల పట్ల కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 25 ఆశ్రమ పాఠశాలలో దాదాపు 6810 విద్యార్థులు ఉండగా అందులో 109 మంది సి.ఆర్.టి ఉద్యోగులు ఉన్నారని సి.ఆర్.టి ఉద్యోగుల సమ్మె ద్వారా గిరిజన విద్యార్థులకు పాఠాలు ఆగడమే కాక విద్యార్థులు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని అవేదన వ్యక్తం చేశారు.ఆశ్రమ పాఠశాలలో ప్రాథమిక విధులు నిర్వహిస్తున్న (సి.ఆర్. టి) కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు వెంటనే మినిమం టైం స్కేల్ మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని,సిఆర్టి టీచర్స్ ల సర్వీసులను క్రమ బద్ధీకరించాలని,ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మహిళా సి.ఆర్. టి లకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు వర్తింపజేయాలని, ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలనీ, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలని,61 సంవత్సరాలు నిండిన సిఆర్టి లకు 20 లక్షల రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, హెల్త్ కార్డు సౌకర్యాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు,లేనియెడల సిఆర్టి ఉద్యోగులతో కలిసి, విద్యార్థులను భారీ సంఖ్యలో తరలించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్దతు పలికిన ఆశ్రమ పాఠశాల టీచర్స్ వార్డెన్ వాలు నాయక్, లాలయ్య, అంజయ్య,నాగేశ్వర్,రామయ్య,వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్ తదితరులు ఉన్నారు.




## వీధి కుక్కల దాడితో కోళ్ల ఫామ్‌లో నాటు కోళ్లు మృతి

- ఆవేదనలో రైతు కుటుంబం



**బయ్యారం,జనవరి 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని జగ్గుతండ గ్రామ పంచాయతీ పరిధిలో నాటు కోళ్లు పెంచే రైతు కొత్త సోమిరెడ్డి కి చెందిన నాటు కోళ్లను గురువారం కోళ్ల ఫామ్ లో రాత్రి సమయంలో 60 కోళ్లను కుక్కలు నోటితో కొరికి చంపినట్లు ఆవేధన వ్యక్తం చేశారు.నాటు కోళ్లు పెంచుతూ, అవే జీవనాధారంగా జీవిస్తున్న రైతు కుటుంబానికి కుక్కకాటుతో కోళ్లను చంపడంతో సుమారుగా 50 నుంచి 60 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారంతో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో ఆ రైతు కుటుంబం ఆవేధన వ్యక్తం చేశారు.గ్రామంలో ఎక్కడా చూసినా,వీధులు వెంట పిచ్చికుక్కల స్వైర విహారం చేస్తున్నాయని తెలిపారు. వాటికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరారు.

## కురవి పశువుల సంతలో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

- కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్
- కురవి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆవిరి మోహన్ రావు





**కురవి, జనవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు గురువారం రోజున కురవి మండల కేంద్రంలోని పశువుల సంత ఆవరణలో సామూహిక మరుగుదొడ్డి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కురవి మండల టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు ఈ కార్యక్రమంలో కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్, టౌన్ ఉపాధ్యక్షులు బాదే వీరభద్రం , ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్ , సీరోలు మండల ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు , కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

- 3వ వార్డ్ కౌన్సిలర్ కవిత - బానోత్ వీరన్న



**నర్సంపేట, జనవరి 02(పీసీడబ్ల్యూ న్యూస్):** మున్సిపాలిటీ నిధులతో నర్సంపేట పట్టణము లోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించి 3వ వార్డు కౌన్సిలర్ కవిత - బానోత్ వీరన్న నర్సంపేట పట్టణంలోని 3వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న మాట్లాడుతూ టీయూఎఫ్ఐడిసి నిధులతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్,గూడూరు సందీప్ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు,ముత్యం శ్రీనివాస్, రామగిరి యాదగిరి, మంచినీళ్ళ కృష్ణమూర్తి,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్







**కరీంనగర్ టౌన్, జనవరి 02(పిసిడబ్ల్యూ న్యూస్):** యువతలో ఐక్యతను పెంపొందించేందుకు, వారి ప్రతిభను వెలికితీసేందుకు పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు జనవరి 10 నుండి 12వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ తెలిపారు. నగరంలోని తన మీకోసం కార్యాలయంలో, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్, మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులతో కలిసి టోర్నమెంట్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, క్రీడలు యువతకు ఒక అద్భుతమైన వేదిక. ఈ పోటీలు కేవలం క్రీడాపరమైన ప్రతిభను మాత్రమే కాకుండా యువతలో ఐక్యత, సహకారం, లక్ష్యసాధన వంటి విలువలను కూడా పెంపొందిస్తాయి. పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు మున్నూరు కాపు యువతకు స్ఫూర్తినిచ్చే ఘట్టంగా నిలుస్తాయి అన్నారు. ఈ క్రికెట్ పోటీలు యువతలో కొత్త ఆశయాలకు నాంది పలుకుతాయనీ, యువకుల ఉత్సాహానికి ఒక మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. మున్నూరు కాపు యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు.

## పెద్దపులి పేరుతో సున్నపురాయి క్వారీ గేట్లు మూసిన ఓరియంట్ అధికారులు

- ఫారెస్ట్, ఓరియంట్ అధికారులతో చర్చలు జరిపి గేట్లు తెరిపించుకున్న ఆదివాసి గిరిజన నాయకులు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 2(పీసీడబ్ల్యు న్యూస్):** ఆదివాసి గిరిజనులందరూ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ఏర్పడక ముందు నుండే వారి రహదారి ఉండేది. గిరిజనులందరూ అడవి ఉత్పత్తుల కొరకు వెళ్లాలి అన్న అలాగే మంచిర్యాల వెళ్ళటానికి ఇదే మార్గం



గుండా వెళ్లేవారు. తిర్యాని నుండి ఎగండి ద్వారా సోనాపూర్ పెద్దాపూర్ ఓరియంట్ సిమెంట్ క్వారీ పక్కన నుండి ర్యాలీగాపూర్ మార్గం ద్వారా మంచిర్యాల వెళ్లి ఎందుకు గిరిజనులకు ప్రధాన రహదారిగా ఉండేది. ఇప్పటికీ ఈ మార్గం ద్వారా ద్విచక్ర వాహనాలపై మంచిర్యాల వెళుతూ ఉంటారు. గత నెల రోజుల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పుల్ల సంచారం చేస్తుండగా వాటిని దృష్టిలో పెట్టుకొని ఓరియంట్ సిమెంట్ సున్నపురాయి గనుల అధికారులు క్వారీ గేట్లు మూసి వేశారని ఆదివాసి గిరిజనులు దీనితో గిరిజనులకు ప్రయాణ మార్గం లేకపోవడంతో ఎటు వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితి వారికి ఏర్పడిందన్నారు.ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సున్నపురాయి క్వారీ గేటు విషయంపై దేవాపూర్ ఫారెస్ట్ ఆఫీసులో రేంజర్ ను కలిసి మాట్లాడిన అనంతరం కర్మాగారం మేనేజ్మెంట్ లైజెన్ వారి దారి విషయంపై చర్చలు జరుపగా సానుకూలంగా స్పందించారని అన్నారు. గతం లాగానే గేటు ద్వారా ప్రయాణాలు కొనసాగుతుందని అధికారులు హామీ ఇచ్చారన్నారు. దీనితో గిరిజన ఆందోళన విరమింప చేశారు. ఆదివాసీల గ్రామసభల అనుమతి లేకుండా ఆదివాసీల రహదారులను మూసి వేయవద్దని సాగు చేసుకుంటున్నా భూమి స్వాధీనం చేసుకుంటే ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# షీటీమ్‌లు ఆకతాయిలకు ఆగడాలపై అడ్డుకట్ట

- మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్న షీటీమ్‌లు
- ఫిర్యాదుల స్వీకరణకు ప్రజలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం
- క్యూఆర్ కోడ్ ద్వారా ఉన్న చోటు నుండే వేధింపులపై నిమిషాల్లో ఫిర్యాదు చేయవచ్చు
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా , జనవరి 2(పిసిడబ్ల్యూ న్యూస్):**మహబూబాబాద్ జిల్లా పరిధిలో షీ టీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కెకన్ తెలిపారు. కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ లు ఆకతాయిలు ఆగడాలకు అడ్డుకట్టు వెస్తునాయని ఆయన అన్నారు.రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, విద్యాసంస్థల , దేవాలయాలుపరిసర ప్రాంతాల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నారు.మహబూబాబాద్,తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలలో షీ టీం పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్ స్టాండ్,రైల్వే స్టేషన్,ముఖ్య కుడలులో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారని తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని, అలాంటి వారికి షి టీమ్స్ ఎల్లపుడు అండగా నిలుస్తూ దైర్యన్ని ఇస్తాయన్నరు.అవగాహన కార్యక్ర మాలు పెంచడం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని షీ-టీమ్ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయి అన్నారు.తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగ డాలను వీడియో రికార్డ్ చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారన్నారు.ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112,తో పాటు 7901142009,8712656935వాట్సప్ నంబర్ లో సంప్రదించాలని , ఉన్నచోట నుండి ఫిర్యాదు చేయడానికి qr.tspolice.gov.in వెబ్సైట్లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.బస్టాండ్, పాఠశాలలు. కళాశాలలు వద్ద మహిళ లను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాంజిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద షీ-టీమ్ ఫోన్ నంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.2024 సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లా పరిధిలో షి టీమ్స్ వారి వివరాలు...షి టీమ్స్ బృందం 1అవగాహన కార్యక్రమాలు - 99షి టీమ్ సభ్యులు ఇప్పటి వరకు సందర్శించిన ప్రాంతాలు ౦ 497టోటల్ పిటిషన్ 76ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేయించిన కేసులు-43రెడ్ హ్యాండెడ్ కేసులు-55కౌన్సిలింగ్ చేసినవి-80మహబూబాబాద్ జిల్లా లో జరిగిన కొన్ని సంఘటనలను చూసినట్లయితేలి జిల్లాలోని మహబూబాబాద్ డివిజన్లో ఒక గ్రామంలో ఒక విద్యార్థి అయిన బాలికను తనకు పరిచయం లేని ఒక వ్యక్తి ఫోన్ చేసి వేదించగా అమ్మాయినీ అట్టి వ్యక్తి నుండి అమ్మాయి కీ బెదిరింపు కాల్స్ రాకుండా చేయడం జరిగింది. తర్వాత ఆ గ్రామంలో మరల ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది.బస్టాండ్ ఏరియాలలో విద్యార్థినులను ఈవిటీజింగ్ చేస్తుండగా వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సిలింగ్ చేయడం, కొన్ని సందర్భాల్లో కేసులు చేయించడం కూడా జరిగింది.జిల్లా కేంద్రంలోని కొన్ని ఏరియాలలో, సినిమా థియేటర్ పరిసర ప్రాంతా లలో ఉండే యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి మత్తుకు బానిస అవు తున్నారు. చదువుకోవాల్సిన వయసులో మైనర్లు ఈ విధంగా దొంగతనాలకు పాల్పడడం, పదార్థాలకు బానిసవ్వడం, మహిళలపై వేధింపులకు పాల్పడటానికి వెనుకాడటం లేదు. ఇటువంటి వాటి గురించి కాలేజీలు, హాస్టల్ లు , గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

# 6 నెలలో మల్కాపూర్ గ్రామానికి గోదావరి జలాలు..

- గ్రామస్తులు తెలిపిన 12పనులలో 6పనులను ఈ ఏడాదిలోనే పూర్తి చేస్తా..
- రైతులకు సంక్రాతిలోగ రైతు భరోసా
- వ్యవసాయ కూలీలకు రూ. 6వేల ఆర్థిక సహాయం





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లన్న గండి నుండి మల్కాపూర్ గ్రామానికి 6 నెలలో గోదావరి జలాలు తీసుకువచ్చి, రెండు పంటలకు నీరు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇందుకు సంబందించిన పంపు హౌస్, పైప్ లైన్ పనులను వారం రోజుల్లోనే ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధిపై గ్రామస్తులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, అభివృద్ధి పనులను గ్రామస్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే కి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 30ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తున్నాని తెలిపారు. నూతన సంవత్సరం 2025లో మొట్ట మొదటి కార్యక్రమం మల్కాపూర్ గ్రామస్తులతోనే అని ఇది శుభ సూచకమని అన్నారు. మల్కాపూర్ గ్రామం గొప్ప రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం, విభిన్న ఆలోచనలు, అభిప్రాయాలు, విధానాలు కలగలిసిన గ్రామం అందుకే మీ అందరితో అభిప్రాయాలు పంచుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతాయని మల్కాపూర్ గ్రామానికి వచ్చాను. 15ఏళ్ల తర్వాత కూడా నాపై నమ్మకంతో మళ్ళీ నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎన్ని చేసిన, ఎంత చేసిన తక్కువేనని వారి ఋణం తీర్చుకోలేనిదని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని, అవినీతి అక్రమాలకు దూరంగా పని చేస్తానే తప్ప ఎవరి దగ్గర రూపాయి ఆశించనని వెల్లడించారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి జరిగింది అని చెప్పుకునే విధంగానే పని చేస్తానని స్పష్టం చేశారు. ముఖాముఖీ కార్యక్రమంలో గ్రామస్తులు తెలిపిన 12ప్రధాన పనులలో 6పనులను ఈ ఏడాదిలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. 1) మల్లన్న గండి నుండి మల్కాపూర్ గ్రామానికి వచ్చే వానాకాలంలోగ గోదావరి జలాలు అందిస్తానని అన్నారు. దానికి సంబందించిన పంపు హౌస్, పైప్ లైన్ పనులను నాలుగు రోజులలోనే ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. 2) మల్కాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. 3) మల్కాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24గంటలు పని చేసే విధంగా సంబంధిత అధికాతులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 4) అసంపూర్తిగా ఉన్న మహిళా కమ్యూనిటీ హాల్ పనులను ఎంపీ నిధులతో పూర్తి చేస్తానని తెలిపారు. 5) 1000 మీటర్ల సిసి రోడ్డు కావాలని అడిగారని కానీ ఒకేసారి 1000 మీటర్ల సిసి వేయలేనని ఈ ఏడాది 500మీటర్ల సిసి రోడ్డు పూర్తి చేస్తానని, దానికి సంబందించిన పనుల వివరాలను అందించాలని తెలిపారు. 6) మల్కాపూర్ గ్రామానికి ఈ సంవత్సరం 100ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని అన్నారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా 100 మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని తెలిపారు.. మిగతా పనులను కూడా సంబంధిత అధికారులతో అంచనాలు సిద్ధం చేయించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసుకుందామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో నియోజకవర్గంలో పర్యటించానున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం స్పెషల్ ఫండ్స్ ఇస్తానన్నారని ఆ నిధులతో వీలైనంత తొందరలోనే చెప్పిన పనులను పూర్తి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతుందని, ఈ ఏడాదిలో ఆర్థిక పరమైన సంక్షోబాలు ఎన్ని ఎదురైనా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్తుందని అన్నారు. రానున్న నాలుగు ఏళ్ళు విజయవంతంగా ముందుకు వెళ్లేందుకు మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం మాములు విషయం కాదని, ఇది ఒక్క తెలంగాణలో, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం అయిందని వివరించారు. వ్యవసాయం చేసుకునే రైతులకు సంక్రాతి లోగ రైతు భరోసా అందించనున్నట్లు అలాగే ఈ జనవరిలోనే వ్యవసాయ కూలీలకు 6వేల ఆర్థిక సహాయాన్ని కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతి కేసులలో ఇరుక్కుపోయిందని అన్నారు. నిజంగా నీతిమంతులే అయితే తెలంగాణ రాష్ట్రంలో ఒక్క కల్వకుంట్ల కుటుంబం పైనే ఎందుకు ఇన్ని అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించారు. 2014 ముందు వాళ్ళ ఆస్తులు ఎన్ని.... ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో తెలపాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో బయట పెట్టాలని సవాల్ విసిరారు. అవినీతికి పాల్పడినవాళ్ళు, ధరణి దుర్వినియోగం చేసిన వాళ్ళు, దళిత బందులో కమిషన్లు తీసుకున్న వాళ్ళు, నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడినవాళ్ళు ఈ రోజు నీతులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. పని లేని, పస లేని, ప్రజల్లో లేని వాళ్ళ విమర్శలు పట్టించుకోవద్దని అన్నారు. రానున్న నాలుగు ఏళ్ళు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలంటే దానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆయిల్ ఫెడ్-2025 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల,చైర్మన్ రాఘవరెడ్డి







**హనుమకొండ ప్రతినిధి, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని సచివాలయంలో గురువారం మంత్రి తుమ్మల చాంబర్ లో తెలంగాణ ఆయిల్ ఫెడ్-2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ రాష్ట్రంలో ఆయిల్ పాం తోటలను విస్తరణ పెంచాలని రైతును రాజును చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆయిల్ పాం రైతుల సమస్యల పరిష్కారానికి ఆయిల్ ఫెడ్ సిబ్బంది నిరంతరం రైతులతో మెరుగైన సంబంధాలు ఎర్పర్చుకోవాలని మంత్రి తుమ్మల, చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండి. హస్మిన్ భాషా జనరల్ మెనేజర్ సుధాకర్ రెడ్డి, మెనేజర్లు శ్రీకాంత్ రెడ్డి, తిరుమలేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి: రవీందర్ సింగ్

**కరీంనగర్ టౌన్, జనవరి 02(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ లో బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఒక ప్రైవేట్ హెూటల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిందర్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలన్నారు. చేతివృత్తులపై ఆధారపడ్డ బీసీ కులాలకు చేయూత ఇవ్వాలని ఆయన కోరారు.








## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**ఖానాపూరం, జనవరి 02, (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంన్ని డిప్యూటీ డిఎం, ఏచ్ఓ డాక్టర్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను 100% విజయవంతం చేయాలని ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ గర్భిణీ స్త్రీల నమోదు, గర్భిణీ స్త్రీల చెకప్స్ హైరిస్క్ వారిని గుర్తించడం వారికి తగిన మందులు సలహాలు ఇవ్వడంమరియు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేలా చూడడం ,పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించడం ప్రసవానంతరం చెకప్స్ తప్పనిసరిగా జరగాలని ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్య కార్యక్రమానికి మహిళలకు పరీక్షలు చేయడం మందులు అందించడం జరగాలని కోరారు.వ్యాధి నిరోధక టీకాల గది లో ఐఎల్ఆర్ , డీప్ ఫ్రిజ్‌లను తనిఖీ చేశారు, రికార్డ్స్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య స్టాఫ్ నర్స్ చిన్ని హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక ఎన్సిడి స్టాఫ్ నర్స్ సబిత మరియు హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్ మొదలగువారు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ రాఘవరెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని, హైదరాబాదులో గురువారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేక పిల్లలకు తల్లి ప్రేమని ఇస్తున్న గోమాత

**- కొన్ని ఘటనలు చూస్తే ఆశ్చర్య పోవాల్సిందే**

**ఖానాపురం, జనవరి 02,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం చిలుకమ్మ నగర్ గ్రామంలో ఓ రైతుకు చెందిన చెందిన ఆవు తన లేగదూడకు పాలిచ్చిన తర్వాత.నాలుగు మేక పిల్లలకు కూడా పాలు ఇస్తుంది. ఆ ఆవు పాలను దూడతో కలిసి నాలుగు మేకపిల్లలు పోటీపడి తాగుతున్నాయి.ఈ ఘటన గురువారం ఉదయం పీసీ డబ్ల్యూ న్యూస్ కు చిక్కడంతో వెలుగులోకి వచ్చింది. అయితే, మేక పిల్లలకు తల్లి లేకపోవడంతో గత కొద్ది రోజుల నుండి ఆవు,మేక పిల్లలకు పాలు ఇస్తోందని స్థానికులు తెలిపారు.తల్లి లేని ఆ మేకలకు పాలిస్తూ తల్లి ప్రేమను అందిస్తోందని, గ్రామస్తులు చెబుతున్నారు. అయితే, ఇది చూసేందుకు చుట్టుపక్కల వారు వస్తున్నారని ఆవు యజమాని,పనికర యాకయ్య ,పేర్కొన్నారు. ఏదైనా కాస్త వెరైటీగా కనిపిస్తే. సోషల్ మీడియాలో వైరల్ చేయడం నెట్టింట ఎప్పుడూ జరిగే పనే ఇప్పుడు గోమాత దగ్గర లేగదూడతో పాటు.. ఆ నాలుగు మేక పిల్లలు పాలు తాగుతున్న వీడియో వైరల్గా మారిపోయింది.



## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు

# తప్పనిసరిగా పాటించాలి

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 2(పీసీడబ్ల్యు న్యూస్):** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్ తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకా లతో పాటు వాహనదారులు అర్ధమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా రవాణా శాఖ నుండి సేవల ను మరింత వేగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగం గా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణానికి సంతాపాన్ని తెలియజేసిన మంత్రి సీతక్క...

● ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటు...



**ములుగు, జనవరి 2(పీసీడబ్ల్యు న్యూస్):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ క్రాస్ రోడ్డు ఎదుట ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని సంతాప సభ మరియు ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రస్తుత పాకిస్తాన్లోని పంజాబ్లో 1932లో జన్మించారు. పంజాబ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తయ్యాక కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తిచేశారు. మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భారత ప్రధానిగా పనిచేశారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వంలోని ఎన్డీయేపై కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ఆయన తొలిసారిగా 2004లో భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2009 నుంచి 2014 వరకు రెండోసారి పదవిలో కొనసాగారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 1991-1996 మధ్య మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా కూడా పనిచేశారు. పీవీ నరసింహారావును ఆర్థిక సంస్కరణల పితామహునిగా భావిస్తారు. పీవీ విధానాల అమలులో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. భారత్కు 13వ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన అనేక బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## ఆపాద్బాంధవుడు అన్వర్..!



**గోదావరిఖని, జనవరి 2(పీసీడబ్ల్యు న్యూస్):** డిసెంబర్ 30న ఆర్జీవన్ వర్క్ షాప్ కు చెందిన మంథెన వెంకటేష్ అనే ఎలక్ట్రిషన్ హెల్పర్ కార్మికుడు ప్రమాదవశాత్తు కరెంట్ పోల్ పై నుండి పడి అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే వెంటనే సిపిఆర్ చేసి పునరుజ్జీవనం అందించిన జవహర్ నగర్ 44వ డివిజన్ కు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ అన్వర్ (సమీర్ క్లినిక్) ని గురువారం జరిగిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్వర్ ను శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతతోటే భారతదేశానికి

# బంగారు భవిష్యత్తు

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ఆత్మకూర్, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువతతోటే భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్చాలని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నేతలు పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు. మీ యువతతోటే కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. మీ అందరికీ నేను అండగా ఉంటానని పార్టీ బలోపేతంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఆత్మకూర్ మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, దామేర మండల యూత్ అధ్యక్షులు నల్ల సుధాకర్, పోలేపాక ప్రశాంత్, బాగాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ముద్రించిన పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

● పాఠశాలకు 4 డ్యూయల్ డెస్క్ బెంచీల బహూకరణ

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న తొర్రూరు ఎంఈఓ





**తొర్రూర్ మండల ప్రతినిధి, జనవరి 2 (పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని పోలేపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన పలు విద్యా కార్యక్రమాల చిత్రమాళికలతో కూడిన దాతలు సహకారంతో అందంగా ముద్రించిన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించడంతో పాటుగా, సుమారు రూ.లు. 15 వేల విలువగల నాలుగు డ్యూయల్ డెస్క్ బెంచీలను ,అలాగే క్రేయాన్స్ పాకెట్స్ పాఠశాలకు బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ పాఠశాలలో ఉన్నత విద్యార్హతలు గల ఉపాధ్యాయ బృందం ఉండటం మూలాన నాణ్యమైన మరియు సామర్థ్యాధారిత విద్య అందటాన్ని తన పరిశీలనలో గమనించినట్లుగా ఆయన తెలిపారు. కీర్తిశేషులు మచ్చ కేశవులు తనయుడు సంకేత్, సాగర్ లు క్యాలెండర్ ను ప్రచురింపజేయగా, కీ.శే.కొండపల్లి శేషగిరిరావు తనయుడు వేణుగోపాలరావు, జగదీశ్వర్ రావు సహకారంతో డ్యూయల్ డెస్క్ బెంచీలను బహుకరించారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న సహఉపాధ్యాయురాలు సుమలత విద్యార్థులందరికీ క్రేయాన్స్ పాకెట్స్ను బహూకరించారు. ఈ పాఠశాలలో ఉత్తమ విద్యార్థి పులుగుజ్జు భానుశ్రీకి ఏంఇ.ఓ తన వంతుగా రూ.లు 500 /నగదు పారితోషకాన్ని ప్రకటించి అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏంఇఓను, మచ్చ సరోజన శాలువా, పుష్పగుచ్ఛంతో ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు భీమా, పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ ఎల్లమ్మ ,సహఉపాధ్యాయులు శ్రీనివాసరావు, స్వాతి, సుమలత, ఝాన్సీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మారి ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే...

**బెల్లంపల్లి:జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ సంతాప సభలో పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్... ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక ఆర్థిక సంస్కరణలు అమలు చేసి భారత దేశం ముందుకు నడిపించిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. 1991లో భారత ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని ఆయన అన్నారు. రాజకీయ నేపథ్యం లేనప్పటికీ ఆర్.బి.ఐ గవర్నర్ గా భారతదేశానికి సేవలు అందించిన ఆయన ఆర్థిక శాఖ మంత్రి గా దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపించి దేశం ఆర్థికంగా బలంగా ఉందని నిరూపించిన మహనీయులు అని అన్నారు. దేశ ప్రదానిగా సెవలందించిన ఆయన ఎంతో నిరాడంబరంగా జీవించారని, ఆయనను నేటి యువతరం నాయకులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన సేవలు ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. రాష్ట్రంలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం, ఐఐటి ఏర్పాటు చేసిన ఆయన చిరస్మరణీయుడు అని అన్నారు. ముఖ్యంగా ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన మహనీయుడు ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల అభివృద్ధి కోసం కాక వెంకటస్వామి తో కలిసి డిఆర్ఎఫ్ పథకాన్ని ప్రవేశపెట్టిన నాయకులు మన్మోహన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, మాజీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## సివిల్ సప్లై కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తాం

● హమాలి సంఘం అధ్యక్షులు సరిగమల సురేష్

**చిట్యాల, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోధుమ వద్ద సిఐటియు పిలుపుమేరకు సివిల్ సప్లై కార్మికులు రెండో రోజు సమ్మె కొనసాగించారు సివిల్ సప్లై కార్మికులు సరిగోమ్ముల సురేష్ మాట్లాడుతూ ఒప్పందం మేరకు కూలి రేట్లకు సంబంధించి జీవో విడుదల చేయకపోవడంతో పాటు బడ్జెట్ కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ సమ్మెలోకి దిగారు. ప్రస్తుతం ప్రతి బస్తా దిగుమతి చేసేందుకు బస్తాకు రూ.26చెల్లిస్తున్నారు. కొన్నినెలల క్రితం జరిగిన ఒప్పందం మేరకురూ.29చెల్లిస్తామని ఒప్పందం జరిగింది. ప్రభుత్వం నుంచి, ఒప్పందం ప్రకారం జీఓను విడుదల చేయకుండాఅధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ హమాలీ కార్మికులు చిట్యాల సివిల్ సప్లయ్గోదాం పాయింట్ వద్ద నిరసన తెలిపారు.

## వరంగల్ జిల్లా బిసి సమాజ్ అధ్యక్షులుగా పిడిశెట్టి సంపత్



**హసన్పర్తి, జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన పిడిశెట్టి సంపత్ ప్రజాపతి వరంగల్ జిల్లా బీసీ సమాజ్ అధ్యక్షులు గా ఎంపికయ్యారు. తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బిసి సమాజ్ గౌరవ అధ్యక్షులు ఆశాడపు దేవేందర్ ప్రజాపతి నియామక పత్రాన్ని అందజేశారు. సంపత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బీసీ సమాజ్ పట్ల నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ బీసీలమంతా ఒక్కటై బీసీలకు రావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా అందేలా కృషి చేయాలని నా వంతుగా ఈ పదవికి తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు.

## ఆకస్మికంగా పర్యటించిన కరీంనగర్ మున్సిపల్ కమిషనర్: చాహత్ బాజ్పేయ్



**కరీంనగర్ టౌన్, జనవరి02(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోనీ నగరపాలక సంస్థ పారిశుధ్య పనుల్లో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ సుడిగాలి పర్యటన చేశారు. 6వ డివిజన్ లో కార్పొరేటర్ కోల మాలతి-సంపత్ పారిశుధ్య అధికారులు, సిబ్బందితో కలిసి కాలనీల్లో పాదయాత్ర చేశారు, రహదారులు, ఖాళీ స్థలాలను, డ్రైనేజీలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రతి వీధిలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకు ప్రజలు అందజేయాలన్నారు.

## కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని:జనవరి02(పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా (ఏంఎస్ఎమ్ఈ) కంప్యూటర్, డి.టీ.పి శిక్షణ తరగతులను గురువారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, జిఎం లలిత్ కుమార్ ప్రారంభించారు. ఈ కోర్సులో 25 మందికి 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే సింగరేణి ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన నూతన పార్క్ స్థలంలో ముఖ్య అతిథితులు మొక్కలను నాటారు. యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, యస్. ఓ. టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

